పట్టభద్రులు, టీచర్ ఎంఎల్‌సి నోటిఫికేషన్ విడుదల

పట్టభద్రులు, టీచర్ ఎంఎల్‌సి ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేస్తున్న జిల్లా కలెక్టర్ హరినారాయణన్

ఎంఎల్‌సి ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేస్తున్న జెసి డాక్టర్ వెంకటేశ్వర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు పట్టభద్రుల, టీచర్ల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికలకు నోటిఫికేషన్ జిల్లా కలెక్టర్ మరియు రిటర్నింగ్ అధికారి ఎం.హరి నారాయణన్ గురువారం కలెక్టరేట్‌లో విడుదల చేశారు. ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు పట్టభద్రుల, టీచర్ల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికలు 2023కు సంబంధించి తొలిరోజున రెండు నామినేషన్లు దాఖలైనట్లు జిల్లా కలెక్టర్ మరియు ఎన్నికల రిటర్నింగ్ అధికారి తెలిపారు. గురువారం ఉదయం 11 గంటలకు ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన ప్రక్రియను ప్రారంభిస్తూ నోటిఫికేషన్‌ను జిల్లా కలెక్టర్ మరియు ఎన్నికల రిటర్నింగ్ అధికారి విడుదల చేశారు. భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఎంఎల్‌సి ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్‌ను నేడు విడుదల చేయడం జరిగిందన్నారు. ఫిబ్రవరి 23వ తేదీ గురువారం వరకు నామినేషన్‌ల ప్రక్రియ కొనసాగుతుందని, ఫిబ్రవరి 24న శుక్రవారం నామినేషన్‌ల స్క్రూటినీ చేయడం జరుగుతుందని తెలిపారు. 27వ తేదీన సోమవారం నామినేషన్‌ల ఉపసంహరణకు అవకాశం ఉంటుందని తెలిపారు. మార్చి 13న సోమవారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎన్నికల పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని, మార్చి 16న గురువారం కౌంటింగ్ ప్రక్రియ ఉంటుందని, మార్చి 21న మంగళవారం ఎన్నికల ప్రక్రియ ముగుస్తుందని తెలిపారు. ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు నియోజకవర్గ టీచర్ల ఎమ్మెల్సీ స్థానానికి ఇండిపెండెంట్ అభ్యర్థిగా చిత్తూరుకు చెందిన 66 ఏళ్ళ జి.రామమూర్తి, గ్రాడ్యుయేట్‌ల ఎమ్మెల్సీ స్థానానికి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కందుకూరుకు చెందిన 42 సంవత్సరాల కె.శ్రీకాంత్ చౌదరి నామినేషన్లు దాఖలు చేసారని రిటర్నింగ్ అధికారి హరినారాయణన్ తెలిపారు.

స్థానిక సంస్థల ఎంఎల్‌సి నోటిఫికేష్ విడుదల

చిత్తూరు లోకల్ అథారిటీస్ నియోజకవర్గంలో ఎమ్మెల్సీ ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల చేసిన రిటర్నింగ్ అధికారి మరియు జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ భారత ఎన్నికల కమిషన్ ఢిల్లీ వారి ఉత్తర్వుల మేరకు ఆంధ్రప్రదేశ్ శాసన మండలి నందలి చిత్తూరు అథారిటీస్ నియోజకవర్గం ఒక ఎమ్మెల్సీ ఎన్నికకు గురువారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని జాయింట్ కలెక్టర్ ఛాంబర్‌లో రిటర్నింగ్ అధికారి మరియు జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ నోటిఫికేషన్ విడుదల చేశారు. చిత్తూరు లోకల్ అథారిటీస్ నియోజకవర్గానికి సంబంధించి ఎమ్మెల్సీ ఎన్నికకు నామినేషన్లు దాఖలు చేయువారు 16 నుండి ఈనెల 23వ తేదీ గురువారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లు దాఖలు చేసుకోవచ్చని తెలిపారు. నామినేషన్ పత్రాలు జిల్లాకలెక్టర్ కార్యాలయంలో పొందవచ్చునని, నామినేషన్లు దాఖలు చేసేవారు ఐదుగురు మాత్రమే రిటర్నింగ్ అధికారి వద్దకు రావలసి ఉంటుందని తెలిపారు. 24వ తేదీ శుక్రవారం ఉదయం 11గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ ఛాంబర్‌లో నామినేషన్లు పరిశీలించడం జరుగుతుందన్నారు. నామినేషన్లు విత్‌డ్రాల్ చేసుకొనేవారు ఈ నెల 27వ తేదీ సోమవారం ఉదయం 11గంటల నుండి సాయంత్రం 3గంటల లోపు విత్‌డ్రాల్ చేసుకోవచ్చని తెలిపారు. ప్రభుత్వ సెలవురోజులలో నామినేషన్లు స్వీకరించబడవుని తెలిపారు. మార్చి 13వ తేదీ సోమవారం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

ప్రభుత్వ లాంఛనాలతో

మాజీ మంత్రి అంత్యక్రియలు

కుతూహలమ్మ భౌతిక కాయానికి నివాళులు అర్పిస్తున్న డిప్యూటీ సీఎం నారాయణస్వామి

ప్రజాశక్తి - గంగాధరనెల్లూరు: మండలంలోని వింజం పంచాయతీ వి.లక్ష్మిరెడ్డిపల్లె దళితవాడలో గురువారం సాయంత్రం రాష్ట్రప్రభుత్వ లాంఛనాలతో మాజీమంత్రి గుమ్మడి కుతూహలమ్మకు అంత్యక్రియలు నిర్వహించారు. తిరుపతిలో బుధవారం ఉదయం మాజీమంత్రి కుతూహలమ్మ మరణించిన విషయం తెలిసిందే. దీంతో వారి కుటుంబసభ్యులు ఆమె భౌతికాయాన్ని తిరుపతి నుండి వారి స్వగ్రామం వి.లక్ష్మిరెడ్డిపల్లి దళితవాడకు గురువారం ఉదయం తీసుకొచ్చారు. ఈసమాచారం తెలుసుకుని పలువురు టిడిపి, వైసిపి, కాంగ్రెస్, బిజెపి, జనసేన పార్టీల నేతలతోపాటు అధికారులు భారీ ఎత్తున తరలివచ్చి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చిత్తూరు ఆర్డీవో రేణుక, చిత్తూరు డిఎస్పి శ్రీనివాసమూర్తిల సమక్షంలో గురువారం సాయంత్రం కుతూహలమ్మ భౌతికకాయానికి అంత్యక్రియలు నిర్వహించే చోట పోలీసులు తుపాకులతో మూడు రౌండ్లు గాల్లోకి కాల్చి గౌరవవందనం సమర్పించారు. డిప్యూటీ సీఎం నారాయణస్వామి, మాజీ ఎమ్మెల్యేలు గాంధి, లలిత కుమారి, బగ్గిడి గోపాల్, మాజీ ఎమ్మెల్యే సీకేబాబు సతీమణి సికె లావణ్య, రాష్ట్ర తెలుగు రైతు ప్రధానకార్యదర్శి మనోహర్ నాయుడు, నియోజకవర్గ టిడిపి కోఆర్డినేటర్ భీమనేని చిట్టిబాబు నాయుడు, మాజీ సిడిసిఎంఎస్ చైర్మన్ వేల్కూరు బాబురెడ్డి, రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ గుణశేఖర్ మొదలి, జిల్లా రెవెన్యూ ఉద్యోగస్తుల అసోసియేషన్ మాజీ ప్రెసిడెంట్ విజయసింహ రెడ్డి, మండల సర్పంచ్ అధ్యక్షులు ఏకాంబరం, మాజీ ఆత్మ చైర్మన్ దేవరాజులు, టిడిపి మండల అధ్యక్షుడు స్వామిదాస్, నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షుడు శ్రీధర్‌యాదవ్, పార్లమెంట్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి దేవ సుందరం, నియోజవర్గ జనసేన కన్వీనర్ పొన్న యుగంధర్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి పోటుగారి భాస్కర్, రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు గుత్తా ప్రభాకర్ నాయుడు, జడ్పీ సీఈవో ప్రభాకర్‌రెడ్డి ఎంపీడీవో శ్రీదేవి, తహాశీల్దార్ ఇన్బనాధన్ నివాళులు అర్పించారు.

తుపాకులతో గాల్లోకి కాల్పులు జరిపి గౌరవ వందనం సమర్పిస్తున్న పోలీసులు

తెలుగు విద్యార్థికి వైద్య విద్యలో గోల్డ్ మెడల్

గోల్డ్‌మెడల్ అందుకుంటున్న నీరజారెడ్డి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: వైద్యవిద్యలో విశేషప్రతిభ కనబరచిన తెలుగు విద్యార్థిని నీరజా రెడ్డికి శ్రీరామయ్య యూనివర్సిటీ ఆఫ్ మెడికల్ సైన్స్ వారు గురువారం గోల్డ్ మెడల్ అందించి సత్కరించారు. చిత్తూరు జిల్లా కలికిరి మండలం చెరువుముందరపల్లికి చెందిన నీరజారెడ్డి ఇంటర్మీడియట్ తర్వాత బెంగళూరులోనే శ్రీరామయ్య యూనివర్సిటీ ఆఫ్ మెడికల్ సైన్స్‌లో రీనల్ రీప్లేస్మెంట్ థెరపీ డయాలసిస్ టెక్నాలజీ నాలుగు సంవత్సరాల కోర్సును పూర్తి చేసింది. ప్రస్తుతం మణిపాల్ యూనివర్సిటీ ఆఫ్ మెడికల్ సైన్స్‌లో ఎమ్మెస్ చేస్తున్నది. అడ్వాన్స్ రినల్ రీప్లేస్మెంట్ తెరఫీ అండ్ డయాలసిస్ టెక్నాలజీలో విశేష ప్రతిభ కనబరిచినందుకు శ్రీరామయ్య యూనివర్సిటీ ఆఫ్ మెడికల్ సైన్స్ అండ్ టెక్నాలజీ వారు నీరజారెడ్డి ప్రతిభను గుర్తించి ఈపురస్కారానికి ఎంపిక చేసింది. గురువారం బెంగళూరు యూనివర్సిటీలో జరిగిన కార్యక్రమంలో డిఆర్డిఓ సెక్రెటరీ సతీష్‌రెడ్డి చేతుల మీదుగా బంగారు పతకాన్ని పురస్కారాన్ని అందుకుంది. చిన్న వయస్సులోనే భిన్నమైన కోర్సును ఎంచుకుని అందులో విశేష ప్రతిభ చూపిన నీరజరెడ్డిని డిఆర్డిఓ సెక్రటరీ సతీష్ రెడ్డితోపాటు యూనివర్సిటీ అధ్యాపక బందం ప్రత్యేకంగా అభినందించారు. వైద్యశాస్త్రంలో ఆధునిక టెక్నాలజీని తెలుసుకోవాలని ఉద్దేశంతోనే ఈకోర్సును ఎంపిక చేసుకున్నానని, దీంతో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నదే తన కర్తవ్యమని నీరజారెడ్డి తెలిపారు.

ఆల్‌ట్రస్ట్‌కు 89మంది విజయం విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ప్రముఖ బహుళజాతి కంపెనీ ఆల్‌ట్రస్ట్ టెక్నాలజీ వారు ఈనెల 10వ తేదీ స్థానిక మిట్టూరులోని విజయం సైన్స్ అండ్ ఆర్ట్ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన ప్రాంగణ ఎంపిక తుది ఫలితాలలో విజయం కళాశాల తృతీయ సంవత్సరం చదువుతు్న విద్యార్థులు 89మంది ఎంపికైనట్లు విజయం విద్యాసంస్థల అధినేత డాక్టర్ తేజోమూర్తి గురువారం ఒక ప్రటనలో తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు 1,80వేల నుండీ 2లక్షల వరకు వార్షిక వేతనం అందిస్తుందని పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల అధ్యాపక బృందం అభినందిచారు.

విద్యార్థులను అభినందిస్తున్న అధ్యాపక బృందం

కార్మికులను పట్టించుకోని కేంద్ర బడ్జెట్

సిఐటియు జిల్లా అధ్యక్షులు చైతన్య

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ప్రధాన కార్యదర్శి సురేంద్రన్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: ఈనెల పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్లో కార్మికులు సంక్షేమంపై ఊసేలేదని సిఐటియు జిల్లా కమిటీ నిరసన తెలిపింది. గురువారం యుటిఎఫ్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు పి.చైతన్య అధ్యతన జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదరి సురేంద్రన్, ఉపాధ్యక్షులు వాడ గంగరాజు మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వడానికి మోడీ ప్రభుత్వం బడ్జెట్లో ఎలాంటి ప్రతిపాదనలు చేయకపోవడం కోట్లాది మంది కార్మికులను నిరాన పరిచిందని విమర్శించారు. పేదలకు ఉద్దేశించిన కేంద్రప్రభుత్వ పథకాలకు అతితక్కువ కేటాయింపులు చేసి పేదల బతుకులను బుగ్గిపాలు చేసిందని ఆరోపించారు. పెరుగుతున్న ధరలను నియంత్రణ చేయడానికి ఎలాంటి నిర్ణయాలు చేయలేదని మున్సిపల్ సర్వీసులను ప్రైవేటు పరం చేసి యూజర్ ఛార్జీలను వసూలు చేయాలని బడ్జెట్‌లో ప్రతిపాదించడం అన్యాయమని కేంద్రబడ్జెట్‌కు వ్యతిరేకంగా నిరసనలు తెలపాలని పిలుపునిచ్చారు. మోడీ విధానాలకు నిరసనగా కార్మికులు, రైతులు వ్యవసాయ కార్మికులు సంయుక్తంగా ఏప్రిల్ 5న లక్షలాది మందితో ఢిల్లీలో జరుగు మహాధర్నాలో పాల్గొనాలని కోరారు. నాయకులు గిరిధర్ గుప్తా మిన్నల్ జ్యోతి, శివకుమార్, ప్రసాద్, గంగ, వరలక్ష్మీ పాల్గొన్నారు.

పారిశుధ్య కార్యక్రమాల్లో నిర్లక్ష్యం వద్దు

నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: పారిశుధ్య కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో పక్కాగా జరగాలని, ఎక్కడా నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ ప్రజారోగ్య విభాగం అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం కమిషనర్ 2వ వార్డు మురకంబట్టు పరిధిలో సత్తెమ్మ కోయిల్‌వీధి, కరణీకర్‌వీధి, మునీశ్వర్ కోయిల్‌వీధిలో పర్యటించారు. స్థానికంగా జరుగుతున్న పారిశుధ్య పనులను తనిఖీ చేశారు. స్వీపింగ్ ఏ సమయంలో చేస్తున్నారు. ప్రతి ఇంటి నుంచి తడి, పొడిచెత్త వేరువేరుగా సేకరిస్తున్నారా లేదా.. కాలువల్లో పూడిక ఏ సమయంలో తీస్తున్నారు.. బుష్ కటింగ్ ఎప్పుడు చేస్తున్నారని అని పారిశుధ్య కార్మికులను అడిగి తెలుసుకున్నారు. డంపర్ బిన్ లకు, పుష్ కాట్‌లకు మరమ్మతులు చేయించాలని అధికారులను ఆదేశించారు. పారిశుధ్యపరంగా ఫిర్యాదులు రాకుండా చూడాలన్నారు. స్థానిక సమస్యలపై కార్పొరేటర్ నవీన్‌తో చర్చించారు. కార్యక్రమంలో ఎంహెచ్‌ఓ డాక్టర్ పి.లోకేష్, శానిటరీ ఇన్స్పెక్టర్ నరసింహ, పారిశుధ్య పర్యావరణ కార్యదర్శులు పాల్గొన్నారు.

పారిశుధ్య పనులు పరిశీలిస్తున్న నగర కమిషనర్ అరుణ

రాష్ట్రస్థాయిలో ప్రతిభ చాటిన డీఎం పురం విద్యార్థులు

రాష్ట్రస్థాయి క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందిస్తున్న హెచ్‌ఎం

ప్రజాశక్తి- కార్వేటినగరం: రాష్ట్రస్థాయి నెట్‌బాల్ క్రీడల్లో డీఎం పురం విద్యార్థులు ప్రతిభ చాటినట్లు ఆ పాఠశాల హెచ్‌ఎం నమశ్శివాయ తెలిపారు. గురువారం పాఠశాల ఆవరణంలో క్రీడా విద్యార్థులను హెచ్‌ఎంతో పాటు ఉపాధ్యాయులు అభినందించారు. ఈసందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ నెల్లూరు జిల్లా ఆత్మకూరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో ఈనెల 13 నుంచి 15వ తేదీ వరకు జరిగిన రాష్ట్రస్థాయి నెట్బాల్ క్రీడల్లో తమ పాఠశాల విద్యార్థులు హెచ్.జ్యోత్స్న, ఏ.కావేరి, ధర్మతేజ అండర్-14 విభాగంలో పాల్గొన్ని మంచి ప్రతిభ కనబరిచి ప్రంశసా పత్రాలను అందుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. రాష్ట్రస్థాయి పోటీల్లో విద్యార్థులు రాణించేలా తర్ఫీదుఇచ్చిన పీఈటీ తిరుమలరాజును అభినందించారు. అలాగే విద్యార్థులు ఇతర పాఠశాలల విద్యార్థులకు భిన్నంగా విద్యలోను రాణిస్తూ, క్రీడల్లోను రాణిస్తూ పాఠశాల పేరును రాష్ట్రస్థాయిలో ఖ్యాతించేలా చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ప్రతివిద్యార్థి విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో హెచ్‌ఎం నమశ్శివాయ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సోలార్ లైట్లు ఏర్పాటు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సహకారంతో చిత్తూరు కార్పొరేషన్ పరిధిలోని 20వ డివిజన్‌లో కార్పొరేటర్ అశోక్ నేతృత్వంలో గురువారం పొతంబట్టు, పిహెచ్ కాలనీలో రూ.17లక్షలతో 45 సోలార్ లైట్లు ఏర్పాటు చేశారు. ఇండియన్ అయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ ఎంతో సేవాభవంతో పేదలు అధికశాతం నివశించే ప్రాంతాలైన పొతంబట్టు, పిహెచ్ కాలనీల్లో సొంత నిధులతో సోలార్ లైట్లు ఏర్పాటు చేయడంతో ఎంతో అభినందనీయమని కార్పొరేటర్ డాక్టర్ అశోక్ తెలిపారు. మరిన్ని సేవాకార్యక్రమాలు నిర్వహించి పేదలను ఆదుకొనేందుకు ఇండియన్ అయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ ముందుకు రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈసందర్భంగా ఇండియన్ అయిల్ కార్పొరేషన్ యాజమానికి కృతజ్ఞతలు తెలిపారు.

సోలార్ లైట్ల ఏర్పాటును పరిశీలిస్తున్న కార్పొరేటర్ అశోక్

పార్టీ కార్యక్రమాల్లో చొరవ చూపాలి : మంత్రి పెద్దిరెడ్డి

పుంగనూరు సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పెద్దిరెడ్డి

ప్రజాశక్తి- పుంగనూరు: పార్టీ కార్యక్రమంలో నాయకులందరూ చొరవ తీసుకొని పనిచేయాలని రాష్ట్ర విద్యుత్, భూగర్భ గనులశాఖ మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. పుంగనూరు మున్సిపాలిటీ పరిధిలో సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు శిక్షణా కార్యక్రమం స్థానిక వాసవి కళ్యాణ మండపంలో గురువారం జరిగింది. శిక్షణ కార్యక్రమానికి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. రాష్ట్రంలో వైయస్ జగన్మోహన్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావాలంటే పార్టీశ్రేణులు శ్రమించి పనిచేస్తే భారీ విజయం సాధిస్తామన్నారు. పుంగనూరు మున్సిపాలిటీలో కొత్తగా 450మంది గృహస్థారథులను సచివాలయ కన్వీనర్లను నియమించామని అన్నారు. అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలన్నారు. ఇప్పటి పరిస్థితుల్లో మనం మరింత కృషిచేస్తే విజయం మరింత సులభంగా మారుతుందన్నారు. సీఎం జగన్‌కు అండగా నిలిచేందుకు ప్రజలందరినీ సిద్ధంగా ఉండేలాగా కన్వీనర్లు చూడాలన్నారు. గతంలో చంద్రబాబు నాయుడు హామీలు ఇచ్చి ప్రజలకు ఎలా మోసం చేశారో సీఎం వైఎస్ జగన్ హామీలు ఎలా అమలు చేశారు. ప్రతిఇంటికీ తెలియజేయవలసిన బాధ్యత గృహసారదులపై ఉంటుందన్నారు. వచ్చే నెల 18 నుండి 26 వరకు జరిగే ఈకార్యక్రమంలో అందరూ పాల్గొని, ఒక్కో ఇంటీన కనీసం రెండుసార్లు సందర్శించాలని ప్రభుత్వపథకాలపై అవగాహన కల్పించాలన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్రంలోనే పుంగనూరు నియోజకవర్గం టాప్‌గా నిలవాలని అన్నారు. మున్సిపాలిటీ, మండలంలోని నాయకులందరూ గృహసారథులకు సహకరిస్తారని చెప్పారు. కార్యక్రమంలో చిత్తూరు ఎంపీ రెడ్డప్ప, అనంతపురం ఎంపీ తలారి రంగయ్య, టిటిడి బోర్డు మెంబర్ కోకల అశోక్ కుమార్, మున్సిపల్ చైర్మన్ హలీం బాష, రాష్ట్ర జానపద కళల అభివృద్ధి చైర్మన్ కొండవీటి నాగభూషణం, పట్టణ గృహసారదుల కన్వీనర్ వరదారెడ్డి పాల్గొన్నారు.

పులిచెర్ల: గృహసారథులకు నాయకులు మార్గదర్శకులుగా ఉండాలని మంత్రి పెద్దిరెడ్డి తెలిపారు. పులిచెర్లలో గురువారం ఏర్పాటు చేసిన సచివాలయ వలంటీర్లు, గహసారథులు శిక్షణా తరగతులకు మంత్రి పెద్దిరెడ్డి హాజరయ్యారు. మంత్రి మాట్లాడుతూ దాదాపు 700 మందికి పైగా కన్వీనర్లు, గహసారథులు పులిచర్ల మండలంలో ఉన్నారు. గహ సారథులు ప్రతి ఇంటికి వెళ్ళి, ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండాలన్నారు. ప్రతి కుటుంబాన్ని కలిసి వైసిపి చేస్తున్న మంచి, టిడిపి చేసిన వంచనను వివారించాలని తెలిపారు. ఎంపీ రెడ్డెప్ప, సింగనమలై నియోజకవర్గ పరిశీలకులు వల్లివేడు రాజారెడ్డి (పథ్విరెడ్డి), అశోక్ కుమార్, మురళీధర్, పెద్దిరెడ్డి, పథ్విరెడ్డి, మురళీమోహన్‌రెడ్డి, సురేంద్రనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగనన్న గెలుపే ధ్యేయంగా పనిచేయాలి

ఎమ్మెల్యే ఎన్ వెంకటే గౌడ

పలమనేరు: 2024 ఎన్నికల్లో జగనన్న ముఖ్యమంత్రిగా గెలుపే ధ్యేయంగా పనిచేయాలని గహసారథులు కన్వీనర్లకు ఎమ్మెల్యే ఎన్. వెంకటే గౌడ సూచించారు. గురువారం పలమనేరు రూరల్ మండలంకు సంబంధించి టి.వడ్డూరు గ్రామంలో గహ సారథులు, సచివాలయ కన్వీనర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ 2024 ఎన్నికలలో జగనన్న ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే దిశగా సమన్వయంతో పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో పలమనేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హేమంత్ కుమార్‌రెడ్డి, ఎంపీపీ రోజా, జడ్పిటిసి మల్లిక రంగనాథం, వైస్ ఎంపీపీలు జయశ్రీ, బాలాజీ నాయుడు, గజేంద్ర, సర్పంచుల సంఘం అధ్యక్షులు విశ్వనాధ రెడ్డి పాల్గొన్నారు.

పలమనేరులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెంకటే గౌడ

యువత ముందుండాలి

'యువగళం' పాదయాత్రలో నారా లోకేష్

ప్రజాశక్తి - కెవిబిపురం (తిరుపతి జిల్లా)



పంటపొలాల్లో నారా లోకేష్

యువత అన్ని రంగాల్లోనూ, అన్ని పార్టీల్లోనూ ముందుండాలని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. తిరుపతి జిల్లా కెవిబిపురం మండలంలోని రాయపేడు యువతులతో ముఖాముఖి నిర్వహించారు. జగన్మోహన్‌రెడ్డి యువతకు ఇచ్చిన హామీలు ఒక్కటీ అమలు చేయలేదన్నారు. యువతుల జీవితాలు నాశనం చేసిన ఘనత జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఇకనైనా యువత ముందడుగు వేసి టిడిపిని ఆదరించాలని, అపుడే యువతకు బంగారు భవిష్యత్ ఉంటుందన్నారు. గురువారం ఉదయం రాయపేడు విడిదికేంద్రం వద్ద 21వ రోజు పాదయాత్ర ప్రారంభ సందర్భంగా స్వాగతం పలికారు. రాగిగుంటలో భోజన విరామం ఇచ్చారు. రాత్రి బైరేజికండ్రిగ విడిది కేంద్రంలో బస చేయనున్నారు.

తిమ్మసముద్రం గ్రామంలో ఎస్టీ కార్యకర్తలతో మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఎస్సీ, ఎస్టీలకు కార్పొరేషన్ నిధులను వారికే దక్కేలా చూస్తామన్నారు. డికెటి భూములు బీసీల చేతుల్లోకి వెళ్లిపోయిందని, టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే న్యాయం చేస్తామన్నారు. రాజులకండ్రిగ గ్రామంలో రైతులతో మాట్లాడుతూ సైకో ప్రభుత్వంలో రైతులకు న్యాయం జరగలేదన్నారు. పంటకు సరైన గిట్టుబాటు ధర కల్పించడం లేదన్నారు. వ్యవసాయానికి మీటర్లు పెడితే పగలగొట్టాలని పిలుపునిచ్చారు. మీటర్లు పెట్టేందుకు రైతులు ఎవరూ అంగీకరించొద్దన్నారు. అధికారులను తరుముకోవాలని పిలుపునిచ్చారు. టిడిపి హయాంలో పండిన పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తామన్నారు. రుణమాఫీ, సబ్సిడి రుణాలు, గిట్టుబాటు ధర, భూసార పరీక్షలు లేకుండా జగన్ ప్రభుత్వం రైతులను దగా చేసిందన్నారు. రైతుల ఆత్మహత్యల్లో రాష్ట్రం దేశంలోనే మూడోస్థానంలో ఉందన్నారు. రాగిగుంట గ్రామంలో టిఎన్‌టియుసి అధ్యక్షులు తెరని జయరాంరెడ్డి ఆధ్వర్యంలో ముదిరాజసంఘం సభ్యులతో సమావేశమయ్యారు. ఈ పర్యటనలో రాష్ట్ర ముదిరాజ సాధికార సంఘం కన్వీనర్ పిఎల్‌రావు ముదిరాజ్, నరేంద్ర ముదిరాజ్ పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ విధానాలు ప్రకటించాలి : రైతుసంఘం

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నిర్వహిస్తున్న యువగళం పాదయాత్రలో వైసిపికి ప్రత్యామ్నాయ విధానాలను ప్రకటించకపోవడం శోచనీయమని ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం జిల్లా అధ్యక్షులు దాసరి జనార్ధన్ అన్నారు. విలేకరులతో ఆయన మాట్లాడుతూ టిడిపిని అధికారంలోకి తీసుకురావడానికి నారా లోకేష్ నిర్వహిస్తున్న పాదయాత్రలో వైసిపికి ప్రత్యామ్నాయ విధానాలను ప్రకటించకుండా, కేవలం ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపడమే పనిగా పెట్టుకున్నారన్నారు. రైతులు, కార్మికులు, వ్యవసాయ కూలీలు, చేతివృత్తులకు టిడిపి హయాంలో ఏం చేస్తారో స్పష్టంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.

బెయిలు పై విడుదలైన మహిళా నాయకులను సత్కరించిన నారా లోకేష్

నగరి: జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, నగరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ గాలి భాను ప్రకాష్ గురువారం నగరిలో మంత్రి రోజా ఇంటికి చీర, గాజులు ఇచ్చేందుకు వెళ్లి అరెస్ట్ అయి బెయిల్‌పై విడుదల అయిన తెలుగు మహిళలను పిలిపించుకుని చీర, గాజులు ఇచ్చి గౌరవించారు.

శ్రీకృష్ణ దేవరాయ విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి పెద్దిరెడ్డి

ప్రజాశక్తి- పలమనేరు: పట్టణంలో ఎంబిటి రోడ్డు సరస్వతీ కేఫ్ ఎదురుగా ఉన్న శ్రీకృష్ణ దేవరాయల విగ్రహాన్ని రాష్ట్రమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ రెడ్డప్ప, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వెంకటే గౌడ, చిత్తూరు ఎమ్మెల్యే జంగాలపల్లి శ్రీనివాసులు, వైయస్సార్సీపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఆకుల గజేంద్ర ప్రసాద్, టిటిడి మెంబర్ పోకల అశోక్‌కుమార్‌ల చేతుల మీదుగా శ్రీకృష్ణదేవరాయల విగ్రహాన్ని గురువారం ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ... శ్రీకష్ణ దేవరాయుల విగ్రహాలు మండల జిల్లా కేంద్రాలలో నెలకొల్పాలని సూచించారు. ఈవిగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం మేళతాళాలతో బ్యాండ్ వాయిద్యాలతో బాణాసంచా నడుమ అంగరంగ వైభవంగా పట్టణంలోని నడిబొడ్డున స్థాపించి ఆవిష్కరించడం చాలా సంతోషదగ్గ విషయమని కొనియాడారు. అనంతరం పేదప్రజలకు విగ్రహదాత వైయస్‌ఆర్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఆకుల గజేంద్రప్రసాద్ చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముల్బాగల్ ప్రభాకర్, బద్రీనాథ్, బలిజ అభ్యుదయసేవా సంఘం గౌరవాధ్యక్షులు సుధాకర్, ప్రెసిడెంట్ పిజెసి.బాబు, కార్యదర్శి కిరణ్ కుమార్, మాజీ గంగమ్మ గుడి చైర్మన్ మాజీ వార్డు మెంబర్ ఏకే మూర్తి, గంగమ్మ గుడి చైర్మన్ నరేష్, మాజీ గంగమ్మ గుడి చైర్మన్ అమ్ములు, సింగల్ విండో చైర్మన్ రఘునాథ్, సుబ్బ నాగయ్య, దైవప్రసాద్, కోటి శ్యామ్, వాసు, గణేష్, శివ, జైశంకర్, సుదర్శన్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీకృష్ణదేవరాయ జయంతి

పుంగనూరు: కాపుల ఆరాధ్యదైవం శ్రీకష్ణదేవరాయలు జయంతి వేడుకలను పుంగనూరు పట్టణంలో ఘనంగా నిర్వహించారు. గురువారం స్థానిక ఇందిరా సిర్కిల్‌లో 549వ జయంతి సందర్భంగా శ్రీకష్ణదేవరాయ చిత్రపటాలు ఏర్పాటు చేసి ఘనంగా వేడుకలు చేశారు. ఈసందర్భంగా పేదలకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. జయంతి వేడుకలలో కాపు కుటుంబ సభ్యులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. రాష్ట్ర జానపద కళ అభివద్ధి చైర్మన్ కొండవీటి నాగభూషణం, నానబాల గణేష్, పూల త్యాగరాజు, మధు రాయల్, డాక్టర్ ప్రభాకర్, సుబ్బారాయప్ప, ఉగ్రణం రత్న, నానబాల మని, కుమార్, నరేష్, బాలు, శివ, సురేష్. రామకష్ణ తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం చేస్తున్న నాయకులు

అల్లుడిని చూడటానికి ఆసుపత్రికి వెళ్లి
గుండెపోటుతో అత్త మృతి

ఆసుపత్రిలోచికిత్స పొందుతున్న శ్రీరాములు, గుండెపోటుతో మరణించిన లక్ష్మమ్మ

ప్రజాశక్తి- సోమల: సోమల పంచాయితీ భారతంమిట్టలో కాపురం ఉంటున్న బత్తల శ్రీరాములు (65) బుధవారం సాయంత్రం సోమల నుండి భారతమిట్టకు వస్తూ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు సోమల నుండి భారతమిట్టకు వస్తుండగా తహశీల్దార్ కార్యాలయం వద్ద వెనక నుండి ద్విచక్ర వాహనంపై వచ్చిన ఎస్.నడింపల్లి పంచాయతీకి చెందిన బీరప్ప అనే వ్యక్తి శ్రీరాములును ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డారు. దీంతో స్థానికులు శ్రీరాములను పీలేరు ఆసుపత్రికి తరలించగా మెరుగైన వైద్యంకోసం తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు. గురువారం ఉదయం విషయం తెలుసుకున్న శ్రీరాములు భార్య అలివేలమ్మ తల్లి లక్ష్మమ్మ(82) అల్లుడిని చూసేందుకు ఆసుపత్రికి వెళ్లి అల్లుడిని చూడగానే హఠాత్తుగా కుప్పకూలి కింద పడిపోయింది. వెంటనే వైద్యులు పరీక్షించి గుండెపోటుతో మరణించినట్లు తెలిపారు. మతి చెందిన లక్ష్మమ్మను సదుం మండలం నడిగడ్డ గ్రామంలో అంత్యక్రియలు జరిపేందుకు తీసుకువెళ్లారు. లక్ష్మమ్మకు భర్త ఉన్నారు. ఒకవైపు భర్త ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఉండగా మరోవైపు కన్నతల్లి హఠాత్తుగా మరణించడంతో శ్రీరాములు భార్య అలివేలమ్మతో పాటు బంధువులు, గ్రామస్తులు తీవ్రసోకంలో మునిగిపోయింది. రోడ్డు ప్రమాద సంఘటనపై సోమల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.

'అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదు'

ప్రజాశక్తి- విజయపురం: టిడిపి ప్రధాన కార్యదర్శి లోకేష్ నగిరి నియోజకవర్గ ఇన్చార్జి గాలి భానుప్రకాష్ మంత్రి రోజాపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదని వైసిపి నాయకులు హెచ్చరించారు. మండలంలో గురువారం వైయస్ కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ మంత్రి రోజా మీద చేసే ఆరోపణలు చేసే స్థాయి నారా లోకేష్‌కు గానీ, గాలి భానుప్రకాష్‌కు గానీ లేదని అన్నారు. వార్డు నెంబర్‌గా కూడా గెలవలేని మీరు మంత్రి రోజాపై అనుచిత వ్యాఖ్యలు చేయడం హాస్యాస్పదం అన్నారు. మీకు మంత్రి రోజాకి నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉందని వెంటనే అనుచిత వ్యాఖ్యలు చేయడం ఆపాలని హెచ్చరించారు. గాలి భానుప్రకాష్ నోటికొచ్చినట్టు మాట్లాడితే నియోజకవర్గంలో ఎక్కడా తిరగలేవని అన్నారు. మండల అధ్యక్షుడు గోపీనాథ్, సర్పంచ్ ప్రసన్న, మురళీకష్ణ, కుమార్ ఎంపీటీసీ రాజగోపాల్, సరళ, వెంకటేష్, నాయకులు శేఖర్‌రాజు గుణశేఖర్‌రెడ్డి, శివరాజు, బాలక్రిష్ణనాయుడు, మునికష్ణ, నార్పరాజు, రమేష్, ప్రతాప్, బాబు తదితరులు పాల్గొన్నారు

టిడిపి సీనియర్ నాయకుడు బాలు మృతి

ప్రజాశక్తి- కార్వేటినగరం: కార్వేటినగరంకు చెందిన టిడిపి సీనియర్ నాయకుడు మునిబాల సుబ్రహ్మణ్యం (బాలు) గురువారం అనారోగ్యంతో మరణించారు. వారి భౌతికాయానికి జిడి నెల్లూరు ఇన్చార్జి చిట్టిబాబు నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు చెంగల్రాయల్ యాదవ్, ప్రధాన కార్యదర్శి రాజేంద్రరెడ్డి నాయకులు పర్వేజ్, నాగేశ్వరరాజు, రవికుమార్, తిరుమలనాద్, వాసుదేవ రెడ్డి, హేమంత్ రెడ్డి, సోము, మురళి, దస్తగిరి, దాము, సందని సందర్శించి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యం

విద్యార్థులకు పెడుతున్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంపీపీ లతబాలాజీ

ప్రజాశక్తి- కార్వేటినగరం: ప్రభుత్వ పాఠశాలల అభివృద్దే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యమని ఎంపీపీ లతబాలాజీ అన్నారు. గురువారం జిల్లా విద్యాశిక్షణా సంస్థ(డైట్) ఆవరణంలోని మోడల్ ఆదర్శ ప్రాథమికోన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనపథకాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం నాడు - నేడు పథకం ద్వారా లక్షలు వెచ్చించి కార్పొరేట్ పాఠశాలల తరహాల్లో ప్రభుత్వ పాఠశాలలను అభివద్ధి చేస్తున్నారని, అలాగే విద్యార్థులకు రోజు విందు భోజనం అందించేందుకు జగనన్న గోరుముద్ద పథకం ద్వారా పౌష్టికాహారం కలిగిన నూతన మెనూ ప్రవేశపెట్టి ఎన్నడూలేని విధంగా ప్రభుత్వం పిల్లలకు రుచికరమనై భోజన వసతి కల్పిస్తోందని చెప్పారు. విద్యాభ్యాసంలో పేదరికం పిల్లలకు అడ్డు రాకూడదన్న దక్పదంతో పిల్లలకు నాణ్యతతో కూడిన సమాంతర దుస్తువులు, షూలు, అందించడం జరిగిందని పేర్కొన్నారు. రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగనన్న అందిస్తున్న ఈ అవకాశాన్ని విద్యార్థులు అందిపుచ్చుకొని రాణించాలని సూచించారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం గాజుల నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పలువురు పాల్గొన్నారు.

ఘనంగా 'బృందావన్' వార్షికోత్సవం

విజేతలకు అవార్డుల ప్రధానం చేస్తున్న అగ్నిమాపక అధికారి పెద్దిరెడ్డి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: స్థానిక బృందావన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ పదో వార్షికోత్సవ వేడుకలు గురువారం స్కూల్ ఆవరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా జిల్లా అగ్నిమాపకాధికారి పెద్దిరెడ్డి, ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ కుమ్మరేంద్ర చౌదరి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ హిమబిందు పాల్గొన్నారు. వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన వివిధ క్రీడాపోటీలు, సాంస్కతిక పోటీల్లో విజేతలకు ముఖ్యఅతిధుల చేతుల మీదుగా అవార్డులు ప్రశంసాపత్రాలను అందజేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. పాఠశాల కరస్పాండెంట్ శైలజకుమారి, డైరెక్టర్ ప్రియతేజ, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.
గమనిక: యాడ్ వార్తా ఫోటో తో సహా పెట్టగలరు.

కార్మికుల కడుపు కొట్టొద్దు

ఎంబిడిఎల్ కార్మికులు ధర్నా

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: మండలంలోని నరహరిపేట డౌన్ వద్ద గల ఎంబీడీఎల్ ఓరియన్ ఫ్యాక్టరీ కార్మికులు గురువారం ఫ్యాక్టరీ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికుల మాట్లాడుతూ కంపెలో కనీస వసతులు కూడా నిర్వాహకులు కల్పించడం లేదని కార్మికులకు ఎలాంటి ప్రమాదం జరిగినా కనీసం ప్రథమచికిత్స చేయటానికి కూడా వసతులు లేవని ఆరోపించారు. సంవత్సరాల తరబడి ఇదే కంపెనీలో పని చేస్తున్నప్పటికీ సరైన వేతనం లేకుండా పర్మినెంట్ కూడా చేయడం లేదని వాపోయారు. కంపెనీలోని యాజమాన్య సిబ్బంది కార్మికులపట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారని వాపోయారు. వేతనం, ఇతర తమ సమస్యల గురించి గానీ యాజమాన్య సిబ్బందికి తెలియజేస్తే తమను పనుల నుండి తొలగిస్తామని బెదిరిస్తున్నారని తెలిపారు. ధర్నా అనంతరం కార్మికులందరూ కలిసి ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి, తహశీల్దార్ బాబు రాజేంద్రప్రసాద్‌కు సమస్యల మీద వినతిపత్రం అందించారు. సమస్యకు తగిన పరిష్కారం జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ స్టేట్ యూత్ సెక్రటరీ వైయస్ జగన్, సేవాదళ్ అభిమాన సంఘం రాష్ట్ర యూత్ ప్రెసిడెంట్ కష్ణమూర్తి రెడ్డి పాల్గొన్నారు.

కాపు సంక్షేమానికి ప్రభుత్వం సహకరించాలి

కాపు జాతీయ అధ్యక్షులు రమేష్‌నాయుడు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: కాపుల సంక్షేమానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సహకరించాలని కాపు జాతీయ అధ్యక్షులు రమేష్ నాయుడు అన్నారు. గురువారం స్థానిక ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శ్రీ కృష్ణదేవరాయలు పాలించిన రాయలసీమ నాడు రతనాల సీమాగా ఉండేదని నేడు కరువు కాటకాలతో అల్లాడుతున్నట్లు చెప్పారు. రాజకీయ పార్టీలు బీసీలకు సముచిత స్థానం కల్పించాలన్నారు. రాయలసీమ జిల్లాల్లో ఏకైక ఎంఎల్ఏ ఆరణి శ్రీనివాసులకు మంత్రి పదవి ఇవ్వాలన్నారు. బీసి అభివృద్ధి అభ్యునతి కోసం కాపు సంఘం పని చేస్తోందన్నారు. కాపు భవనాల నిర్మాణాలకు జిల్లాకేంద్రాల్లో ఐదు ఎకరాలు కేటాయించడంతో పాటు రూ.10కోట్లు రూపాయలు మంజురు చేయాలన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం కాపు భవనాల నిర్మాణాలకు సహకారం అందించాలన్నారు. కాపు భవనాల్లో యువతకు నైపుణ్య శిక్షణ అందించేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో కాపు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తులసీరామ్, నాయకులు కోలా కిరణ్, రామూర్తి, బాలాజిలు పాల్గొన్నారు.

తోటలపై ఏనుగుల మంద దాడి

ప్రజాశక్తి- సోమల: సోమల మండలం 81చిన్న ఉప్పరపల్లి పంచాయతీ శీలయ్యగారిపల్లి, గురికానివారిపల్లి గ్రామాలకు చెందిన పలు రైతుల మామిడి, చెరుకు పంటలపై ఏనుగుల మంద దాడి చేసి రైతులకు తీవ్రనష్టాన్ని కలిగించాయి. బుధవారం అర్ధరాత్రి ఏనుగుల మంద పంట పొలాలపై దాడి చేసి నష్టం చేసిన విషయాన్ని గురువారం ఉదయం రైతులు పొలాల వద్దకు వెళ్ళినప్పుడు తెలుసుకొని అటవీశాఖ సిబ్బందికి విషయాన్ని తెలియజేశారు. గురికానివారిపల్లెకు చెందిన నాగభూషణం చెరకు తోట, శీలయ్యగారిపల్లెకు చెందిన హరిబాబు మామిడి చెట్లు కొమ్మలు విరిచి వేశాయి. అంతేకాకుండా ఉప్పరపల్లికి చెందిన ఓ రైతుకు చెందిన టమోటా పంటపై దాడి చేసి తీవ్రంగా నష్టం కలిగించినట్లు రైతులు తెలిపారు. ఏనుగుల మంద రైతుల పంట పొలాలపై దాడులు చేయకుండా అటవీ శాఖ వారు చర్యలు తీసుకోవాలని రైతులు గ్రామస్తులు కోరుతున్నారు.

ఏనుగుల మంద విరిచేసిన మామిడి తోట, తొక్కి నాశనం చేసిన చెరకు తోటలు

ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జగనన్న హౌసింగ్ కాలనీలో సామూహిక గహప్రవేశాలకు సమయం దగ్గర పడుతున్నందున ఇళ్ల నిర్మాణపనులు వేగవంతం చేయాలని నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం కమిషనర్ తిమ్మసముద్రం లేఅవుట్‌ను సందర్శించారు. స్థానికంగా జరుగుతున్న ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి, లబ్ధిదారులతో మాట్లాడారు. ఇంటి పనులను వీలైనంత త్వరగా పూర్తిచేసేలా చూడాలన్నారు. మేస్త్రీలు ఆదివారాల్లో కూడా పనిచేయాలని కోరారు. లేఅవుట్లలో నిర్దేశించుకున్న మేరకు ఇళ్లనిర్మాణాలను పూర్తిచేయాలని, ఇందుకోసం లబ్ధిదారులను, మేస్త్రీలను సమన్వయం చేసుకోవాలన్నారు. జరుగుతున్న నిర్మాణాలు, పూర్తిచేయాల్సిన పనులపై సూపర్వైజర్ అధికారులు, హౌసింగ్ అధికారులు, అమినిటీ కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో ఏసీపీ రామకష్ణుడు, హౌసింగ్ ఏఈ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ఇండ్ల నిర్మాణాలను పరిశీలిస్తున్న కమిషనర్ అరుణ

సంక్షిప్త వార్తలు

ఘనంగా డీకే శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: మాజీ ఎంపీ, టిటిడి మాజీచైర్మన్ డీకే ఆదికేశవులు కుమారుడు డీకే శ్రీనివాస్ జన్మదిన వేడుకలు నగరంలోని స్థానిక లక్ష్మీనగర్ కాలనీలోని వారి స్వగహంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డీకే శ్రీనివాస్ కేక్ కటింగ్ చేశారు. నగరంలోని పలువురు ప్రముఖులు మాధవన్, ప్రదీప్, ఢిల్లీ, బాబు పాల్గొన్నారు.

మహాశివరాత్రికి సిద్ధమవుతున్న శివాలయం

ప్రజాశక్తి- రొంపిచెర్ల: మహాశివరాత్రికి రొంపిచెర్ల సమీపంలోని కట్టకింద శివాలయం సిద్ధమవుతోంది. ఈ మేరకు ఆలయ కమిటీచైర్మన్ కోటా వెంకటరమణ ఆలయానికి రంగులు వేయిస్తున్నారు. గత మూడేళ్లుగా ఆలయాన్ని అన్నిరకాలా అభివద్ధి చేస్తున్నారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సహకారంతో సీసీ రోడ్డు వేశారు. దాతల సహకారంతో అయ్యప్ప స్వామిగుడి, వినాయక స్వామిగుడి, సుబ్రహ్మణ్య స్వామి గుడిలను నిర్మించారు. అన్నిరకాల గుడులు ఇక్కడ ఉండడంతో భక్తులు కూడా రోజు రోజుకు ఎక్కువ సంఖ్యలో వచ్చి పూజలు చేస్తుంటారు. శని, ఆదివారాలలో ప్రత్యేక పూజలు ఉత్సవాలు జరుగుతాయని ఆలయ కమిటీ చైర్మన్ తెలిపారు. భక్తులకు అన్ని వసతులు కల్పిస్తున్నామని తెలిపారు.

కుతూహలమ్మ చిత్రపటానికి టిడిపి నాయకుల నివాళి

ప్రజాశక్తి- కార్వేటినగరం: మాజీ వైద్య,ఆరోగ్యశాఖ మంత్రి, మాజీస్పీకర్ డాక్టర్ కుతూహలమ్మ చిత్రపటానికి కార్వేటినగరంలోని గాండ్లమిట్ట కూడలి వద్ద టిడిపి నాయకులు ఘనంగా నివాళ్లు అర్పించారు. పార్టీ అధ్యక్షులు చెంగల్రాయల్ యాదవ్, కార్యదర్శి రాజేంద్రరెడ్డి, జిడి నెల్లూరు బిసి సేల్ అధ్యక్షులు రవియాదవ్ ఆమె చేసిన సేవాలను కొనియాడారు.

ద్విచక్ర వాహనాల వేలంతో ఆదాయం

ప్రజాశక్తి - కార్వేటినగరం: ద్విచక్రవాహనాల వేలంపాటలో ప్రభుత్వానికి రూ.25,960లు ఆధాయం వచ్చినట్లు అసిస్టెంట్ ఎన్ఫోర్సుమెంట్ సూపరింటెండెంట్ ఆయేషా బేగం తెలిపారు. గురువారం స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణంలో అక్రమంగా సారా తరలిస్తూ పోలీసులకు పట్టుబడిన నాలుగు ద్విచక్రవాహనాలను జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు వేలం వేశారు. ఈసందర్భంగా ఏఈఎస్ మాట్లాడుతూ మండలంలో అక్రమ సారా తరలిస్తూ పట్టుబడిన ద్విచక్రవాహనాలను గుజిరీ కింద వేలం వేయడంతో రూ.25,960లు ఆదాయం వచ్చినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ దస్తగిరి, ఏఎస్ఐ మునికష్ణ, సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

ద్విచక్రవాహనాలను వేలం వేస్తున్న ఏఈఎస్ ఆయేషా బేగం

రూ.30 లక్షలతో పెట్రోల్ బంక్ ఏర్పాటు

ప్రజాశక్తి- రొంపిచెర్ల: తిరుపతి- మదనపల్లి జాతీయ రహదారిలోని పెద్దగొట్టిగల్లు వద్ద రూ.30లక్షలతో సహకార సంఘం ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేస్తున్నట్లు సింగల్ విండో చైర్మన్ దేవలపల్లి హరినాధరెడ్డి తెలిపారు. పెట్రోల్ బంక్ పనులను గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రొంపిచెర్ల సహకార సంఘం జిల్లాలోని ఆదాయంలో మొదటి స్థానంలో ఉందన్నారు. రాష్ట్ర అటవీ విద్యుత్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సహకారంతో జాతీయ రహదారిలో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. పెద్దగొట్టిగల్లు వద్ద ఉన్న ప్రభుత్వస్థలంలో పెట్రోల్ బంక్ ఏర్పాటుకు ప్రభుత్వం నుంచి ఉచితంగా స్థలాన్ని మంత్రి కేటాయించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు రీజనల్ ఆఫీసర్ రాంప్రసాద్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పెట్రోల్ బంక్ స్థలాన్ని పరిశీలిస్తున్న దేవలపల్లి హరినాథరెడ్డి

విద్యార్థి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి- సోమల: మండలంలోని బట్టువారిపల్లి పాఠశాలలో చదువుతున్న గోకుల్ అనే విద్యార్థి గత నెల పాఠశాల నుంచి ఇంటికి వెళుతుండగా రోడ్డు ప్రమాదంలో మతి చెందాడు. గోకుల్ చదువుతున్న పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయబందం, గ్రామస్తులు కలిసి గోకుల్ కుటుంబాన్ని ఆదుకునే క్రమంలో బాలుడి అమ్మమ్మకు తమ వంతు సాయంగా రూ.7,500లు ఆర్థిక సహాయాన్ని గురువారం అందజేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ బాబురెడ్డి, హెచ్ఎం సలీమున్నీసా, ఎస్ఎంసి చైర్మన్ వినోద్, కన్వీనర్ దాము, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయానికి ధారాపాత్ర వితరణ

ప్రజాశక్తి- సోమల: మండల కేంద్రమైన సదుం గార్గేయనది ఒడ్డున వెలసిన శ్రీవల్లి సమేత సుబ్రహ్మణ్యస్వామి ఆలయ ఆవరణంలోని అభీష్ట మత్యుంజయ మరకతేశ్వరస్వామి వారికి భక్తులు రూ.70వేలు విలువచేసే ధారాపాత్రను గురువారం ఆలయంలో విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, దాతలు, అర్చకులు పాల్గొన్నారు.

కామాంధుడు వెంకటేశ్వర్లును శిక్షించాలి : సిఐటీయు

ప్రజాశక్తి - సత్యవేడు : అంగన్‌వాడీ కార్యకర్తపై లైంగిక వేధింపులకు పాల్పడిన వెంకటేశ్వర్లును కఠినంగా శిక్షించాలని సిఐటియు డివిజన్ కార్యదర్శి ఎం.రమేష్, అంగన్‌వాడీ యూనియన్ ప్రాజెక్టు నాయకురాలు నిర్మల డిమాండ్ చేశారు. రెండు రోజుల క్రితం సోమవారం పోలయ్య కొడుకు ఎం.వెంకటేశ్వర్లు అంగన్‌వాడీ సెంటర్‌లో విధులు నిర్వహిస్తున్న టీచర్ అంగన్‌వాడీ భవనంలో బాత్రూం లేక ఎదురుగా ఉన్న ఇంటి బాత్రూంకు వెళ్లగా అక్కడే కాపుగాసి ఉన్న కామాంధుడు వెంకటేశ్వర్లు బాత్రూం తలుపు తట్టి లైంగిక వేధింపులకు పాల్పడ్డాడని వారు మండిపడ్డారు. బాత్రూం తలుపు తీసిన ఆమెకు 500 నోట్ల కట్ట చూపించి మానసికంగా ఇబ్బంది పెట్టాడన్నారు. అంగన్‌వాడీ టీచర్ కేకలు వేయడంతో చుట్టుపక్కలవారు రావడంతో వెంకటేశ్వర్లు పరుగు పెట్టాడన్నారు. వెంటనే బాధితురాలు శ్రీసిటీ పోలీసులకు ఫిర్యాదు చేశారని, వెంకటేశ్వర్లును కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. శ్రీసిటీ ఎస్ఐ స్పందిస్తూ ఎఫ్ఐఆర్ నమోదు చేశామని చెప్పారు.

అంగన్వాడీ కేంద్రం సందర్శన

తిరుపతి(మంగళం): పద్మావతి పురం లోని అంగన్వాడీ కేంద్రాన్ని శిశు సంక్షేమ శాఖ సెక్టార్ సిరి సందర్శించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు ఇస్తున్న ఆహారం, ప్రీ ప్రైమరీ ద్వారా పిల్లలకు బోధిస్తున్న పాఠ్యాంశాలను అడిగి తెలుసుకున్నారు. అలానే సచివాలయాన్ని సందర్శించి ఏఎన్ఎం లతో మాట్లాడి స్థానికంగా ఐదేళ్లలోపు పిల్లల ఆరోగ్యాన్ని, బాలింతలకు అందుతున్న పోషక పదార్థాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పిడి జయలక్ష్మి, డైరెక్టరేట్ సిబ్బంది రోజా రమణి, అన్నపూర్ణ, సునీత, నరసింహమూర్తి పాల్గొన్నారు.

నేడు ఏపీపీఎస్సీ ఎండోమెంట్ ఈవో గ్రేడ్ 3 పరీక్షలు : డిఆర్ఓ

తిరుపతి టౌన్ : ఈనెల 17న ఎండోమెంట్ ఈవో గ్రేడ్ 3 పరీక్షలు ఆన్లైన్ విధానంలో ఇయాన్ డిజిటల్ రామిరెడ్డి పల్లె పరీక్ష కేంద్రంగా నిర్వహించనున్నట్లు డిఆర్ఓ తెలిపారు. ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాసరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం డిఆర్ఓ అధ్యక్షతన డిఆర్ఓ ఛాంబర్ నందు పరీక్షల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. డిఆర్ఓ మాట్లాడుతూ రామిరెడ్డిపల్లి వద్దగల ఇయాన్ డిజిటల్ నందు ఆన్లైన్ ఎగ్జామ్స్ రెండు సెషన్ల లో నిర్వహించనున్నామని, ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12 వరకు, అలాగే 2.30 నుండి 5 గంటల వరకు ఉంటుందని తెలిపారు. ప్రతి సెషన్ లోను 180 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని ,విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని పరీక్ష కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహించాలని సూచించారు. సమావేశంలో స్పెషల్ బ్రాంచ్ ఎస్పై ప్రియాంక, ఏఈ ఎలక్ట్రిసిటీ నాగరాజు, ఆర్టీసీ సత్యనారాయణ రెవిన్యూ అధికారులు. పాల్గొన్నారు